ప్లాస్టిక్‌కు గుడ్‌బై స్టీల్‌కు వెల్‌కమ్

ఆరోగ్యాన్ని కాపాడుకుందాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం !

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 27 / : సోమవారం రోజు మా ప్రియ సోదరుడు పడమటి శ్యామ్ సుందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, నేను విద్యాభ్యాసం చేసిన శ్రీ వాణి విద్యాలయంలో విద్యార్థుల కోసం ఒక సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, అలాగే మన ఆరోగ్యానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తున్న నేపథ్యంలో, "ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లకు బదులుగా స్టీల్ వాటర్ బాటిళ్లను ఉపయోగిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో 100 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనని ఫౌండేషన్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన జనని ఫౌండేషన్ చైర్మన్ పడమటి జగన్మోహన్ రెడ్డి , రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు సత్యనారాయణ , కార్యదర్శి రమేష్ , జ్ఞాన ప్రకాశ్ రెడ్డి ,శెట్టి బాలయ్య యాదవ్, నర్సింగ్ రావు ,శ్రీ వేణు మాధవ్ , శ్రీ పాండురంగారెడ్డి , ఏం.ఆర్.ఓ మోహన్ రెడ్డి ,పెండం వేణు, మంచికంటి వెంకటేశం గారు, దేవేందర్ చారి , కిషోర్ , కన్నయ్య , శ్రీ వాణి విద్యాలయం కరస్పాండెంట్ నరసింహారెడ్డి , ఉపాధ్యాయ మిత్రులు మరియు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తూ, మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం.

యాదగిరిగుట్టలో భారీగా కొవ్వొత్తుల, కాగడాల ర్యాలీ

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 27 / : యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల (వైకుంఠ ద్వారం) వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీదుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.మోడీ హటావో.. దేశ్ బచావో.. అంటూ నినాదాలు చేశారు. కొవ్వొత్తుల ర్యాలీలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, విద్యార్థులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని.. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ భారీ కొవ్వొత్తుల ర్యాలీలో విప్, ఎమ్మెల్యే బీర్ ఐలయ్యతో పాటు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చీర శ్రీశైలం, నాయకులు ముక్కెర మల్లేష్ యాదవ్, పెలిమిల్లి శ్రీధర్ గౌడ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, పుప్పాల నరసింహ, సుబ్రమణ్యం, భూమండ్ల శ్రీనివాస్, కొంత మోహన్ రెడ్డి, బబ్బూరి శ్రీధర్, కౌకుంట్ల బాలరెడ్డి, గుండు నరసింహ గౌడ్, ఎరుకల హేమేందర్, నువ్వుల రమేష్, గుంటి యాదగిరి, బొజ్జ శ్రీనివాస్, పెళిమెల్లి లావణ్య, బరిగే రమ్య రామచందర్, సుడుగు జీవన్ రెడ్డి, కా టబత్తిని ఆంజనేయులు, బండి జంగమ్మ, ఎరుకల వెంకటేష్ గౌడ్, సుడుగు వెంకటరెడ్డి, పచ్చిమట్ల మనోజ్ గౌడ్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అధిష్టాన ఆదేశాలపై అశ్వారావుపేట భారత రాష్ట్ర సమితిలో గందరగోళం

•మండల సమన్వయకర్త నియామకంపై కార్యకర్తల్లో తీవ్ర చర్చ.

•కేసీఆర్, కేటీఆర్ ప్రకటించిన ప్రక్షాళన నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలు.

•పార్టీ శ్రేణుల్లో స్పష్టత కోరుతున్న కార్యకర్తలు.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 27 / అక్షరం న్యూస్ :-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో భారత రాష్ట్ర సమితి (దీ=నా) అంతర్గత వ్యవహారాలు రాజకీయ చర్చకు దారితీశాయి. పార్టీ అధిష్టానం గతంలో ప్రకటించిన సంస్థాగత ప్రక్షాళన నిర్ణయాల నేపథ్యంలో స్థానికంగా మండల సమన్వయకర్త నియామకం జరగడం కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది.

ప్రక్షాళన నిర్ణయం తర్వాతే కొత్త కమిటీలు

గత ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర కమిటీ మినహా జిల్లా, నియోజకవర్గ, మండల, అనుబంధ సంఘాల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

స్థానిక నియామకంపై ప్రశ్నలు

ఈ నేపథ్యంలో అశ్వారావుపేట మండల సమన్వయకర్త నియామకం జరగడం స్థానిక పార్టీ శ్రేణుల్లో సందేహాలకు తావిచ్చింది. అధిష్టానం ప్రకటించిన నిర్ణయాల అమలుకు ముందే ఈ నియామకం ఏ ప్రాతిపదికన జరిగిందనే అంశంపై కార్యకర్తలు వివరణ కోరుతున్నట్లు సమాచారం.

కేడర్‌లో సందిగ్ధం

రాష్ట్రవ్యాప్తంగా పాత కమిటీల రద్దు అమల్లో ఉన్న సమయంలో అశ్వారావుపేటలో జరిగిన ఈ పరిణామం పార్టీ కార్యకర్తల్లో గందరగోళాన్ని సృష్టించింది. అధిష్టానం ఆదేశాలపై స్థానిక నాయకత్వం స్పష్టత ఇవ్వాలని, ఈ అంశంపై పార్టీ ఉన్నత నాయకత్వం స్పందించాలని పలువురు కార్యకర్తలు కోరుతున్నారు.

ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా రాజకీయ చర్చకు దారితీయగా, అధిష్టానం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

సుజాతనగర్ మండల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

- **ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పిస్తున్నాం**
- **కొత్తగూడెం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం**
- **పార్టీలకతీతంగా పెదవర్గాలకు సంక్షేమ ఫలాలు**
- **రూ.1.95కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**
- **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం /?సుజాతనగర్ / జూలై 27 / అక్షరం న్యూస్-: కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్ మండల పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లో రూ.1.95 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుజాతనగర్ కార్పొరేషన్ ప్రాంతంగా మారిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రతీ గ్రామంలో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సుజాతనగర్ నుండి శివాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు అందుబాటులోకి తెచ్చామన్నారు. సుజాతనగర్‌లో మున్సిపల్ సబ్ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతో పాటు, సింగభూపాలెం చెరువుకట్ట అభివృద్ధి కోసం రూ.5.5 కోట్లు మంజూరు కానున్నట్లు వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ (న్యాక్) కేంద్రం మంజూరైందని,అదేవిధంగానియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన నిధుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ భారతి, ఏఓ నర్మద, విద్యుత్ శాఖ ఏఈ కిషన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు మండల నాయకులు వీర్ల మల్లేష్, దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉసురుతీసిన నీట్ కుంభకోణం

- **ఉద్యమ పోరుకు తలవంచిన ఢిల్లీ పీఠం.**
- **ఢిల్లీ కేంద్రంగా సాగిన విద్యార్థుల పోరాట పటిమ అభినందనీయం.**
- **నీట్‌ను రద్దు చేసి పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకే ఇవ్వాలి.**
- **ఉద్యమ విరమణ హామీలను కేంద్రం తక్షణమే నెరవేర్చాలి.**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 27 / అక్షరం న్యూస్ -: : దేశంలో కోట్లాది మంది విద్యార్థుల ఉసురుతీసిన నీట్ కుంభకోణానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, విద్యార్థి లోకం సాగించిన వీరోచిత ఉద్యమ పోరుకు ఎట్టకేలకు ఢిల్లీ పీఠం తలవంచక తప్పలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నీటి పరీక్షా పేపర్ల లీకుతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నివాళులర్పిస్తూ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి ఓల్డ్ డిపో వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించి కూనంనేని మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువజనులు ప్రదర్శించిన అసమాన పోరాట పటిమ ఎంతో అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తును నాశనం చేసే నీట్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, వైద్య విద్య ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యమ విరమణ హామీలను కాలయాపన చేయకుండా తక్షణమే అమల్లోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను వ్యాపారీకరిస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే ఎలాంటి నిర్ణయాన్నైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్యవర్గ సభ్యులు కంచర్ల జములయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, ఎస్కే ఫహిన్, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, సపవట్ రవి, ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, బోయిన విజయకుమార్, బండి నరసింహ, దర్గయ్య, గడ్డం సతీష్, రాకేష్, షాహిన్, కైసర్, గోవిందు, జహీర్, పి సుధాకర్, హతిరం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

దొంతికుంట చెరువుకు ముప్పు రైతుల ఆవేదనకు కలెక్టర్‌కు ఫిర్యాదు

- **మినీ ట్యాంక్‌బండ్, వాకింగ్ ట్రాక్ పనులతో నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోందని ఆరోపణ.**
- **ఇన్‌లెట్ మార్గాలు మూసివేయడంతో ఎండిపోతున్న వరి నారుమళ్లు.**
- **రైతుల భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని విజ్ఞప్తి.**



Officer Copy

GOVERNMENT OF TELANGANA

Bhadradri Kothagudem District Prajavani Acknowledgment

Grievance ID:	DBDKG27072600051	Grievance Date:	27-JUL-2026
Citizen Name:	Nune Hanumantharao	Mobile No.:	9441555963
Gist of Grievance:	Aswaraopeta మున్సిపాలిటీ పరిధిలోని దొంతికుంట చెరువు ఆయకట్టు రైతుల విన్నపం		

Your Grievance has been forwarded to the Aswaraopeta Municipality - Bhadradri Kothagudem for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 27 / అక్షరం న్యూస్ :-అశ్వారావుపేట పట్టణ పరిధిలోని దొంతికుంట చెరువులో మినీ ట్యాంక్‌బండ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం పేరిట చేపడుతున్న పనులు చెరువు ఉనికికే ముప్పుగా మారాయని ఆయకట్టు రైతులు, పట్టణ ప్రజలు ఆరోపించారు. చెరువు లోపలి భాగంలో నిబంధనలకు విరుద్ధంగా రింగ్ రోడ్డు నిర్మించడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు రైతుల సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.

చెరువు విస్తీర్ణానికే ముప్పు

సుందరీకరణ పేరుతో చెరువు లోపలి భాగంలో సుమారు ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారని రైతులు ఆరోపించారు. దీంతో చెరువు నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుందని, భవిష్యత్తులో చెరువు మనుగడకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

బఫర్ జోన్ మాయం... రియల్ ఎస్టేట్‌కు లబ్ధి?

చెరువుకు స్పష్టమైన హద్దులు నిర్ణయించకుండా ప్రైవేట్ భూముల యజమానులకు ప్రయోజనం చేకూరేలా లోపలి వైపు రహదారి నిర్మిస్తున్నారని రైతులు ఆరోపించారు. బఫర్ జోన్‌ను పూర్తిగా తొలగిస్తూ చేపడుతున్న నిర్మాణాల వల్ల భవిష్యత్తులో చెరువు భూములు కబ్జాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

నీరు రాక ఎండిపోతున్న నారుమళ్లు

చెరువులోకి వచ్చే ప్రధాన ఇన్‌లెట్ మార్గాలను పూడ్చివేయడంతో వర్షాలు కురుస్తున్నప్పటికీ నీరు చెరువులోకి చేరడం లేదని రైతులు వాపోయారు. దీంతో సాగు సీజన్‌లో నీటి కొరత ఏర్పడి వరి నారుమళ్లు ఎండిపోతున్నాయని, ఇప్పటికే తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల డిమాండ్లు

జిల్లా ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించాలని, రైతుల భాగస్వామ్యంతో ప్రత్యేక రైతు కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనల మేరకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయకట్టు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అక్రమ నిర్మాణాలను నిలిపివేసి చెరువు విస్తీర్ణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో చెన్నూరు రామకృష్ణ, నూనె హనుమంతరావు, పుట్టి మధు తేజ, పి. నరసింహారావు, సిహెచ్. శ్రీనివాసరావు, పి. వెంకటేశ్వర్లు, ఎన్. శ్రీను, పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.